


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


పర్యావరణ పరిరక్షణ అందరి లక్ష్యం కావాలి-ఐ ఎస్ సి యు ఎఫ్.



2లో


Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 157 పేజీలు - 08 వెల - 05/-

శనివారం 06-06-2026





# ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి

**: విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు**

- అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- 'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

**బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి**

భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. భారతదేశ సముద్ర ఆహార ఉత్పత్తిలో, ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు గణాంకాలతో వివరించారు. "దేశ మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతం, రొయ్యల ఉత్పత్తిలో ఏకంగా 66 శాతం మనదే. దేశ సముద్ర ఆహార ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 38 శాతం, అంటే సుమారు రూ.28,000 కోట్లకు పైగా ఏపీ నుంచే సమకూరుతోంది. ప్రపంచ సీ-ఫుడ్ వ్యాపారంలో భారత్ వాటా కేవలం 5 శాతమే ఉంది. దీన్ని పెంచడానికి అపార అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే, దేశ ఎగుమతులు కూడా వృద్ధి చెందుతాయి" అని ఆయన అన్నారు.


ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆక్వా రంగం సమగ్రాభివృద్ధికి ఒక బృహత్ ప్రణాళికను చంద్రబాబు ప్రకటించారు. అమరావతి, భీమవరం, కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం, నెల్లూరు ప్రాంతాలను కలుపుతూ ఒక 'ఆక్వా కారిడార్' అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. "ఈ కారిడార్‌లో పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, ఆధునిక టెక్నాలజీతో కూడిన ఒక సమగ్ర ఎకో సిస్టం ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ వ్యయంతో అత్యధిక ఉత్పత్తి సాధించడమే మా లక్ష్యం. 'పాండ్ టు పోర్టు, ఫార్మర్ టు గ్లోబల్ కన్స్యూమర్' అనే విధానంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు. 'ఆంధ్రా రొయ్య... ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

మిగతా 2లో

# 198 ఎకరాల భూమి...

## విలువ రూ.30 వేల కోట్లు... కాపాడిన హైడ్రా!

- పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె
- రూ.30 వేల కోట్ల విలువైన ఈ భూమికి హైడ్రా రక్షణ
- చారిత్రక రాతి నిర్మాణాలను కాపాడేందుకు చర్యలు
- ఎన్జీవో ఫిర్యాదు, కోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
- కబ్జాల నివారణకు హైడ్రా ప్రత్యేక డ్రైవ్



2

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం

# మంత్రులకు శాఖల కేటాయింపు నా చేతుల్లో లేదు: సీఎం డీకే



- కర్ణాటకలో కొత్త ప్రభుత్వంలో మొదలైన విభేదాలు
- మంత్రి పదవికి రాజీనామా చేసిన సీనియర్ నేత రామలింగారెడ్డి
- బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి
- ఇది అధిష్ఠానం నిర్ణయమని స్పష్టం చేసిన సీఎం డీకే శివకుమార్
- రామలింగారెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడి

మిగతాది 2లో

# రెండేండ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి

**పనుల పురోగతిపై ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండోరోజు పర్యటన**



- మొదటి దశలో పాలమూరు నుంచి ఉద్దండపూర్ వరకు
- 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం
- 30 నెలల్లో రూ.32 వేల కోట్లు ప్రాజెక్టుల అప్పులు కట్టాం
- నోరు తెరిస్తే బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు మాట్లాడుతున్నారు

రాబోయే రెండేండ్లలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి 26 లక్షల ఎకరాలకు సాగు నీరందిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రాజెక్టుల్లో జరుగుతున్న పనుల పురోగతిపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండో రోజు పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్ మండలంలోని కరివేన గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టుల పనుల కోసం పదేండ్ల కేసీఆర్ పాలనలో రూ. లక్ష? 81 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. అందులో రూ. లక్ష కోట్లు కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికే ఖర్చు చేశారని గుర్తు చేశారు. అత్యంత కీలకమైన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, ఇతర ప్రాజెక్టులతోపాటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామ లమవుతుందని పేర్కొన్నారు. మొదటి దశలో పాలమూరు నుంచి ఉద్దండపూర్ వరకు పూర్తి చేస్తామని తెలిపారు.

మిగతాది 2లో



2

# మెగా డీఎస్సీపై ఆరోపణలు..

- మెగా డీఎస్సీ-2025 పై ఆరోపణలను ఖండించిన ప్రభుత్వం
- మెరిట్, రిజర్వేషన్ల ప్రకారమే నియామకాలు జరిగాయని స్పష్టీకరణ
- కంప్యూటర్ ఆధారిత పరీక్షతో పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేశామన్న అధికారులు

మెగా డీఎస్సీ-2025 నియామక ప్రక్రియపై వస్తున్న ఆరోపణలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ

# ఏపీలో చిన్న న్యూక్లియర్ రియాక్టర్లు...

**లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన రష్యా కంపెనీలు**

- రష్యా పర్యటనలో ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ చర్చలు
- అణు విద్యుత్, డీశాలినేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు రోసాటమ్‌కు ప్రతిపాదనలు
- అల్యూమినియం ప్లాంట్లు, రిఫైనరీల ఏర్పాటుకు రుసాల్ సంస్థకు ఆహ్వానం



2

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో కీలక అడుగులు వేస్తున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు, ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ప్రపంచ ప్రఖ్యాత అణుశక్తి దిగ్గజం రోసాటమ్ (=శీయ్‌శీఎ), అల్యూమినియం తయారీ సంస్థ రుసాల్ (=ఖూూూ) ఉన్నత స్థాయి ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఏపీలో భారీ పెట్టుబడులు పెట్టాలని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిశ్రమలు



# యుద్ధానికి ముగింపు పలుకుదాం..

- యుద్ధాన్ని ముగించేందుకు నేరుగా చర్చలు జరపాలని ప్రతిపాదన
- లేఖను పుతిన్ చదివారని వెల్లడించిన క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్
- చర్చలకు తాము సిద్ధంగానే ఉన్నామని రష్యా ప్రకటన
- స్విట్జర్లాండ్, టర్కీ వంటి దేశాల్లో భేటీకి జెలెన్స్కీ సూచన

ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలికే దిశగా అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నేరుగా చర్చలు జరిపేందుకు సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్

మిగతాది 2లో

# పదవిగా కాదు బాధ్యతగా భావిస్తాను : లింగమనేని రమేష్

- జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్ ఎంపిక
- దీనిని పదవిగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నట్లు వెల్లడి
- మద్దతిచ్చిన పవన్, మోదీ, చంద్రబాబులకు కృతజ్ఞతలు
- రాజ్యసభలో సామాన్యుడి గొంతును వినిపిస్తానని హామీ
- రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టీకరణ



జనసేన పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి

మిగతాది 2లో

# సింగరేణిలో భారీ కుంభకోణం..

## రూ.1,600 కోట్ల బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్



- సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైనట్లు కేటీఆర్ ఆరోపణ
- సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు డిమాండ్

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ాజజూ)లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు.

మిగతాది 2లో

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



మహానంది, పల్లె వెలుగు వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్ర రెడ్డి, చలమ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగభూషణం పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటారు.వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి ప్రకృతికి తోడ్పాటు కావాలని, నాటిన ప్రతి మొక్కను విరివిరిగా పెంచే విధంగా సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చలమ డిఆర్ఓ నాగేశ్వరరావు, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, బిజేపి శ్రీశైలం సర్ కన్వీనర్ పడకండ్ల నాగేశ్వరరావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మదిలేటి స్వామి, విజయ వర్ధన్, అటవీ శాఖ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం..



పాణ్యం జూన్ 05 పల్లె వెలుగు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సమావేశానికి మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీలు,ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.అధికారులు తమ అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరుకావాలన్నారు.

## గిద్దలూరు లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన.





పల్లె వెలుగు గిద్దలూరు. గిద్దలూరు మండలం కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో త్వరలో జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసుపత్రి (పి హెచ్ సి) పరిసర ప్రాంతాలు, హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న స్థలం, కార్యకర్తల సభా వేదిక ప్రాంగణాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పరిశీలించారు. పర్యటన ఏర్పాట్లు సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాకపోకలు, భద్రత, మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## తొలగించిన మెడికల్ శానిటేషన్ కార్మికులను
## విధుల్లోకి తీసుకునే వరకు పోరాటం

**-- ఏఐటీయూసీ నంద్యాల పట్టణ సమితి**






పల్లె వెలుగు -- నంద్యాల రూరల్ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ శానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ నంద్యాల పట్టణ అధ్యక్షుడు డి. శ్రీనివాసులు, కార్యదర్శి ధనుంజయ్ డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ కార్మికులుగా సేవలందిస్తున్న కార్మికులను ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా విధుల నుంచి తొలగించారని వారు ఆరోపించారు. తొలగింపులకు బాధ్యులైన పద్మావతి మెడికల్ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడుపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు, పద్మావతి మెడికల్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ మెడికల్ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజశేఖర్‌కు, డీఎంహెచ్‌వో కార్యాలయ సూపరింటెండెంట్ స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తొలగించిన శానిటేషన్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ, ఉపాధ్యక్షురాలు తులసమ్మతో పాటు విధుల నుంచి తొలగించబడిన 13 మంది కార్మికులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి లక్ష్యం కావాలి-ఐ ఎస్ సి యు ఎఫ్.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్వామి రెడ్డి భవన్లో భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం(ఇస్కఫ్) జిల్లా అధ్యక్షులు షణ్ముఖరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి లక్ష్యం కావాలి అని ఉద్ఘాటించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన అగ్ర దేశాలు పెద్ద మొత్తంలో కాలుష్యాన్ని వెదజల్లుతూ పేద దేశాలపై ఆంక్షలు విధిస్తున్నారని, యుద్ధం వల్ల పర్యావరణానికి సవాళ్లు ఎదురవుతున్నాయని, మనదేశంలో కూడా హిమాలయాలు మరియు ఈశాన్య రాష్ట్రాలు తీవ్ర వాతావరణ మార్పులకు గురి అవుతున్నాయని మన నంద్యాల ప్రాంతంలో కూడా నల్లమల అడవులు అంతరించిపోతుండడం వలన తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలని, ఇస్కఫ్ ఆధ్వర్యంలో పేదల నివసించే ప్రాంతాల్లో మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ గౌరవ సలహాదారు మరియు న్యాయవాది బి శంకరయ్య, గౌరవ అధ్యక్షులు అబులైస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రియాజ్, సిపిఐ నాయకులు ప్రసాదు, జిల్లా ఉపాధ్యక్షులు, న్యాయవాది పి వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శులు కరీం భాష, సంజీవ రాయుడు, కోశాధికారి మురళీదర్ ,దర్శకుడు కోటేంద్రరావు, అధ్యాపకులు ఎండి రఫీ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, సరోజమ్మ ప్రసంగించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు రఫీ వినిపించిన కవిత ఆకట్టుకుంది.

## జిల్లాలో గంజాయి నియంత్రణపై ప్రత్యేక నిఘా

**● జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ● ఐదు నెలల్లో 8 కేసులు నమోదు.. 23 మంది అరెస్ట్.. 23.193 కిలోల గంజాయి స్వాధీనం ● యువత భవిష్యత్తును నాశనం చేసే వారిపై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్**

పల్లె వెలుగు - నంద్యాల క్రైమ్



నంద్యాల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) లిలిసునీల్ షోరాణ్, ఐపీఎస్లిలి తెలిపారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతూ, పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గంజాయి నిర్మూలనతో పాటు యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రదేశాల్లో విద్యార్థులు, యువత, ప్రజలకు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి మే నెల వరకు జిల్లాలో 8 గంజాయి కేసులు నమోదు కాగా, 23 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి లిలి23.193 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గంజాయి రవాణా, విక్రయాలు లేదా యువతను మాదకద్రవ్యాల వైపు ప్రోత్సహించే వారిని ఎంతటివారైనా ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. నిందితులపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే లిలిపీడీ యాక్ట్లిలి కూడా ప్రయోగిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్పీ సునీల్ షోరాణ్ తెలిపారు.

## ప్రియా సిమెంట్స్ ఫ్యాక్టరీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**☛ఆవరణలో 4,840 మొక్కలు నాటిన కార్మికులు**

**☛పర్యావరణ పరిరక్షణకు ఉద్యోగుల ప్రతిజ్ఞ, గ్రీన్ ర్యాలీ**







పల్లెవెలుగు-ప్యాపిలి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచర్ల గ్రామం రైన్ సిమెంట్స్ లిమిటెడ్ (ప్రియా సిమెంట్) ఫ్యాక్టరీ ఆవరణలో బుధవారం ఉద్యోగులు, కార్మికులు పర్యావరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ మల్లికార్జున రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వనరుల సంరక్షణ, కాలుష్య నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్యాక్టరీ యాజమాన్యం, సిబ్బంది పలు సేవా, అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఫ్యాక్టరీ మైనింగ్ (గని) ఆవరణలో కార్మికులు, అధికారులు కలిసి ఒకేరోజు 4,840 మొక్కలను నాటారు. మొక్కల పెంపకం ద్వారానే వాతావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు కాలుష్యాన్ని అరికట్టవచ్చని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ? పర్యావరణంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో సిబ్బంది భారీ 'గ్రీన్ ర్యాలీ' నిర్వహించారు. అనంతరం ఫ్యాక్టరీ ప్రాంగణంలో సామూహికంగా 'మాస్ హౌస్‌కీపింగ్' (పరిశుభ్రత కార్యక్రమం) చేపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. నిత్య జీవితంలో పర్యావరణానికి హాని కలిగించబోమని, ప్రకృతిని కాపాడుకుంటామని ఉద్యోగులు, కార్మికులందరూ కలిసి ఈ సందర్భంగా పర్యావరణ ప్రతిజ్ఞచేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించడం, తడి-పొడి చెత్తను వేరు చేసి నిర్వహించడం, నీటి సంరక్షణ పద్ధతులు మరియు విద్యుత్ శక్తిని ఆదా చేయడం వంటి పలు పర్యావరణహిత అంశాలపై నిపుణులు ఉద్యోగులకు అవగాహన కల్పించారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ పాటించదగిన సులువైన పర్యావరణ రక్షణ చిట్కాలను వివరించారు. ?ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో, ఎంతో ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటుకున్నారని కంపెనీ పీఆర్ఓ కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీలోని ఇతర విభాగాల అధిపతులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**☛కిసాన్ నగర్ పార్క్ వద్ద ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**

**☛సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే, కూటమి నాయకులు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పాణ్యం శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కల్లూరు అర్బన్ 21వ వార్డు పరిధిలోని కిసాన్ నగర్ పార్క్ వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ చేపట్టారు. అనంతరం పార్క్ ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ***"ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుంది. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నంగా మొక్కలు నాటాలి. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారే వరకు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి పౌరుడు తీసుకోవాలి."***

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని



నందవరం పల్లె వెలుగు జూన్ 5 నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని. టీడీపీ గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న మొక్కలు కార్యక్రమంలో పాల్గొన్నారు పర్యవర్ణని కాపాడుకోవాలి అంటే ప్రతి కుటుంబం కూడా ఇంటి ముందర చెట్లు నాటు కోవాలని వారు తెలిపారు.వాతావరణ మారుపుకు ప్రధాన కారణం మనిషి చేసుకున్న స్వయం కృప అపరధం అడవలు నరికి వేయడం అని పర్యావరణని కాపాడుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రామారావు టిడిపి నాయకులు ఉసేని భీమన్న అశోక్ కుమార్ శివన్న దేవదాస్ జక్కయ్య ,లాజర్ ,రాముడు, శివ క్రిస్టఫర్, చిన్నారులు పాల్గొన్నారు

# చిన్నారి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే లక్ష్యం







మహానంది, పల్లె వెలుగు ప్రతి

చిన్నారి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'నవచేతన' పేరుతో బాల్యారంభ అభివృద్ధి ఈసీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని వైద్యాధికారి డాక్టర్ భగవాన్ దాస్ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జడ్పీ పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో మండంలోని అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గర్భధారణ నుంచి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి వెయ్యి రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైన కాలం అన్నారు. ఈ సమయంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి సెకనుకు దాదాపు 10 లక్షల న్యూరల్ కనెక్షన్లు ఏర్పడతాయని తెలిపారు. పిల్లల మెదడు అభివృద్ధిలో 80 శాతం మూడేళ్లలోపు, 90 శాతం ఆరేళ్లలోపు పూర్తవుతుందన్నారు. ప్రారంభ సంవత్సరాల్లో అందే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్పందనాత్మక సంరక్షణ, ప్రారంభ అభ్యసన అవకాశాలు, భద్రత, పిల్లల భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం, ఉత్పాదకత, శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావం చూపుతాయని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత మాట్లాడుతూ.. ప్రతి చిన్నారి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నవచేతన పేరుతో బాల్యారంభ అభివృద్ధి (ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్‌మెంట్) ఈసీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోప్రారంభించిందన్నారు. బాలల అభివృద్ధిలో ఆలస్యాలను ముందుగానే గుర్తించి సకాలంలో జోక్యం చేసుకునేందుకు మహిళా..శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖలు సమన్వయంతో 'నవచేతన' అనే మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ సాధనాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నాయి అని తెలిపారు. ప్రారంభ సంవత్సరాల్లో అందే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్పందనాత్మక సంరక్షణ, ప్రారంభ అభ్యసన అవకాశాలు, భద్రత, ప్రేరణ పిల్లల భవిష్యత్తు విద్య, ఆరోగ్యం, ఉత్పాదకత, శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ఈ సాధనం 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. నవచేతన వేదిక ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలలో స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞాన వికాసం, సామాజిక-భావోద్వేగ అభివృద్ధి వంటి ఐదు ప్రధాన అభివృద్ధి రంగాలను వ్యవస్థీకృతంగా పరిశీలించగలరని తెలిపారు. దీని ద్వారా అదనపు మద్దతు లేదా ముందస్తు జోక్య సేవలు అవసరమయ్యే పిల్లలను త్వరగా గుర్తించవచ్చని చెప్పారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, వయస్సుకు అనుగుణమైన స్క్రీనింగ్ నిర్వహించడం, అభివృద్ధి ఆలస్యాలు,వైకల్యాలను గుర్తించడం, ముందస్తు రిఫరల్ మరియు జోక్యాలను ప్రోత్సహించడం, కుటుంబ స్థాయిలో పోషణాత్మక సంరక్షణ పద్ధతులను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ హుస్సేన్ రెడ్డి, అన్ని గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొప్పుల ప్రసాద్‌కు "జాతీయ వాగ్దేవి" పురస్కారం



నంద్యాల రూరల్. జూన్ 05 . (పల్లె వెలుగు ):జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని స్థానిక 'గంగా సదన్' వేదికపై ప్రతిష్టాత్మక "జాతీయ వాగ్దేవి పురస్కారాల" ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలుగు భాషా సాహిత్యాలకు చేస్తున్న విశేష కృషికి గాను నంద్యాలకు చెందిన ప్రముఖ రచయిత, కవి కొప్పుల ప్రసాద్ ని ఈ ప్రతిష్టాత్మక 'జాతీయ వాగ్దేవి పురస్కారం'తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ... తాను నిత్యం భాషా సాహిత్య సేవలోనే నిమగ్నమై ఉంటానని, తన కృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని ఆయన పేర్కొన్నారు. జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ కాశిరాజు రాంప్రసాద్ అధ్యక్షతన ఈ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మైనార్టీ వ్యవహారాల ప్రధాన సలహాదారు మహమ్మద్ అహ్మద్ షరీఫ్, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి పాల్గొన్నారు. నిర్వహణా సారథులుగా దేగల మహేష్, బొల్లు రామమోహన్, డా. శోభ కణేదల్, ఆకెళ్ళ స్వాతి వ్యవహరించారు.?ఈ సందర్భంగా రచయిత కొప్పుల ప్రసాద్‌కు న్యూక్లియస్ కళాశాలల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డి, కవి నరేంద్ర, నీలం వేంకటేశ్వర్లు, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు, అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ మరియు పలువురు కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు.

# అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో మొక్కల నాటారు



హోళగుంద పల్లె వెలుగు జూన్ 05 54వ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హొళగుంద మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చిదానంద, సింగిల్ విండో డైరెక్టర్ ఏ.ఈ.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని కోరారు. చెట్ల పెంపకం ద్వారా ప్రకృతి సమతుల్యత



కాపాడబడటమే కాకుండా, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని సూచించారు. చెట్లు పెంచడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గి, వర్షపాతం సమతుల్యంగా ఉండేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఈ. సుధ, మండల ప్రధాన కార్యదర్శి మహేష్, ఉల్లిగన్న, నిజగుణ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అస్తమించని మేధా సూర్యుడు అంబేద్కర్

- సిరాలదొడ్డి గ్రామంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ,,,,,
- హక్కుల కోసం దళిత, గిరిజనులు సింహాలై గర్జించాలి,,,,,,
- దళిత సంఘాలు పిలుపు








ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 5 చదువునే ఆయుధంగా మలుచుకొని 16 డిగ్రీలు సాధించి, వేల పుస్తకాలను అధ్యయనం చేసి ప్రపంచ జ్ఞానానికి దిక్సూచిగా మారి నేటికి భారత ప్రజల హృదయాలలో డా.బి.ఆర్.అంబేద్కర్ అస్తమించని మేధా సూర్యుడుగా వెలుగొందుతున్నారని కెవిపియస్ జిల్లా అధ్యక్షులు సప్పోగు దేవ సహాయం, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ లు పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండలం,సిరాల దొడ్డి గ్రామంలో దళితులు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిలువెత్తు విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ దళితులు దళిత సంఘాల నేతలను గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి ఘన స్వాగతం పలికారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి దళిత,బహుజనుల ఐక్యతను చాటారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా గజమాలలతో పూలమాలంకరణ చేసి ఘన నివాళులు అర్పించారు. ఆనంతరం గ్రామ దళితులు ఏర్పాటు చేసిన సభలో పలువురు దళిత నేతలు ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించి, భారతదేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రచించి ప్రతి పౌరుడికి స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వాలకు పునాదులు వేయడమే కాకుండా ప్రాథమిక హక్కుల ద్వారా జీవించే హక్కు కల్పించిన గొప్ప మానవతా వాది అంబేద్కర్ అని కొనియాడారు. మేకలుగా ఉన్నంత కాలం బలిస్తూనే... ఉంటారని డా.బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తితో హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం సింహాలై గర్జించాలని కోరారు. నేడు పాలకులు సుప్రీంకోర్టు తీర్పు ద్వారా క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని, ఎస్సీ హోదా రద్దు అని తీర్పును ఇప్పించడం వెనుక మతవాదుల, మనువాదుల కుట్ర దాగి ఉందని ఆవేదన చెందారు. దళితులు మతం మారినంత మాత్రాన సామాజిక వివక్ష పోలేదని, ఆకలి, అవమానాలు, అసమానతలతో, అంతరాలతో... నలిగిపోతున్నారని మండి పడ్డారు. దళితుల మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభలో ప్రముఖ కళాకారులు కత్తి రంగన్న, గోనెగండ్ల కరుణాకర్ ల ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్,ఆంధ్రప్రదేశ్ బేడ,బుడగ జంగం సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహాళ్ళి మహదేవ్ మాదిగ, ఉపాధ్యాయులు కనకవీడు భాస్కర్, అంపయ్య, యం.ఏ.ఓ. బనవాసి వినోద్, కెవిపిఎస్ నాయకులు సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, కలుగొట్ల రాజా రమేష్, సుమాల రాజు, కోటేకల్ చిన్నప్ప, సీనియర్ దళిత నాయకులు అల్వాల నాగరాజు, ముగతి నరసన్న, సిరాల దొడ్డి గ్రామ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటి సభ్యులు లక్ష్మన్న, గోపాల్,మారెన్న రాముడు,రాజశేఖర్, యోహాను తదితరులు పాల్గొన్నారు.

# "రాజ్యసభకు దువ్వారపు రామారావును ఎంపిక చేయాలి:రజక సంఘ నాయకుల డిమాండ్"



హోళగుంద పల్లె వెలుగు జూన్ 05 రజక జాతి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న రజక జాతీయ ముద్దుబిడ్డ, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఎస్టిమేట్ కమిటీ సభ్యులు దువ్వారపు రామారావును ఈసారి రాజ్యసభ సభ్యత్వం కేటాయించాలని రజక సంఘ నాయకులు మహేష్, రామలింగ, ఉలిగన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రజక వర్గ సమస్యల పరిష్కారానికి దువ్వారపు రామారావు విశేషంగా సేవలందిస్తున్నారని, సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటు కేటాయించాలని కోరారు. రజక సమాజానికి సముచిత ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతో ఈ డిమాండ్‌ను పార్టీ నాయకత్వం సానుకూలంగా పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు మంగయ్య, నాగేంద్ర, అరికెర వీరేష్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# భవిష్యత్ తరాల మనుగడకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*-మండల టిడిపి నాయకులు*



నందవరం పల్లె వెలుగు జూన్ 5 భవిష్యత్ తరాల మనుగడకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి నాయకులు తెలిపారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని టిడిపి నాయకులు,అధికారులు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందవరం కేజీబీవీలో ఇన్చార్జి పద్మాలత,రంగమ్మ,విద్యా కమిటీ చైర్మన్ భీమన్న ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం ఏపీవో శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్,జిల్లా మాజీ వైస్ చైర్మన్ పుష్పవతి,టిడిపి మండల అధ్యక్షులు ఖాసీంవలి పాల్గొన్నారు. స్కూలు ఆ వ ం ణ ల ో ఉపాధ్యాయులు,అధికారులు,నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు క్యాన్సర్, షుగర్ వ్యాధుల బారినపడి మందులపై ఆధారపడుతున్నారని,కాలుష్యం పెరగకుండా చెట్లు నాటాలన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటి ప్లాస్టిక్‌ను దైనందిన జీవితం నుంచి దూరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ టీం గురు రాజ్,స్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది,ఈసీ శ్రీనివాసులు, పిడిఓ శ్రీనివాసులు, టిడిపి నాయకులు భీమశేఖర్,టి ఏ శివ,ఫీల్డ్ అసిస్టెంట్ శివ, రాజు పాల్గొన్నారు.

# బీఎల్‌ఓలకు సర్వే కిట్ల పంపిణీ



హోళగుంద పల్లె వెలుగు జూన్ 05 ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 15 నుండి జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించే సర్వే నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కిట్లను శుక్రవారం బీఎల్‌ఓలకు డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం, మార్పులు, చేర్పులు, తొలగింపులు సక్రమంగా జరిగేలా బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రజలు బీఎల్‌ఓలకు సహకరించి అవసరమైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్..



పాణ్యం జూన్ 05 పల్లె వెలుగు : పాణ్యం తహసీల్దారుగా వి.ప్రవీణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన శివ శంకర్ రెడ్డి కడప జిల్లా వేంపల్లె కి బదిలీపై వెళ్లారు.కర్నూలు తహసీల్దారుగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ బదిలీపై ఇక్కడకు వచ్చారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# మొక్కలు నాటుదాం -భావితరాలను కాపాడుకుందాం

--వెల్లాల.మధుసూధనశర్మ





ఆదోనిరూరల్ పల్లె వెలుగు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండగిరి పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణములో డిల్ పి ఓ తిమ్మక్క పర్యవేక్షణలో మండగిరి గ్రామ ప్రజలు నాయకులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటిన అనంతరం డిఎల్పీఓ తిమ్మక్క మరియు మధుసూదన శర్మ మాట్లాడుతూ మొక్కలు నాటడం వాటిని పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తద్వారా భావితరాలకు సంపూర్ణమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని అందించవచ్చని మధుసూదన శర్మ తెలిపారు.కాబట్టి మొక్కలు నాటడం మొక్కుబొడిగా కాకుండా మండగిరి పంచాయతీ తరుపున నిధులను కేటాయించి లేదా మండగిరి పంచాయతీ పరిధిలో డబ్బులు ఉన్న సంపన్నుల ద్వారా నిధులను సేకరించి మంచి మంచి ఫలాను అందించే మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేయడం చేస్తే ప్రతి ఇంట్లో ఒక మొక్క శ్రద్ధగా పెంచే అవకాశం ఉంటుందని తద్వారా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పర్యావరణ పరిరక్షణ లక్ష్యాన్ని తొందరగా చేరుకోవచ్చని మధుసూదన శర్మ తెలిపారు.ఈ కార్యక్రమములో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, హైస్కూల్ కమిటీ చైర్ పర్సన్ పార్వతమ్మ, లక్షుమన్న, నాగేష్,గాదిలింగప్ప, చిట్టెమ్మ ,మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రభాత్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 5: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న ప్రభాత్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బండి ఆత్మకూరు అటవీ క్షేత్రాధికారి నాసిర్ ఝా నేతృత్వంలో ప్రభాత్ కాలశాలలో అమ్మ కోసం ఒక చెట్టు అన్న నినాదంతో " ప్రకృతి స్ఫూర్తితో వాతావరణం కోసం మన భవిష్యత్తు కోసం" అనే నేపథ్యంలో విద్యార్థుల చేత మొక్కలు నాటించి వారికి విత్తనబంతులు యొక్క తయారీ విధానాన్ని వాటి ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు అడవుల యొక్క ప్రాముఖ్యత ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలు పర్యావరణ ప్రాముఖ్యత మొదలైన విషయాలపై అవగాహన కల్పించి, పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభాత్ కళాశాల చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కాశీం నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పకృద్దీన్, రాజేష్,ప్రసన్న తో పాటు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో అనంత అరణ్య ప్లాంటేషన్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 5 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలలో అనంత అరణ్య ప్లాంటేషన్ ఏర్పాటు చేయుటకు కళాశాల ప్రాంగణంలో గుంతలు తీసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం స్థానిక పాఠశాల ఆవరణలో అనంత ఆరోగ్య సంకల్పం 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నెట్ జీరో హెల్తీ క్యాంపస్ ప్రోగ్రాం కింద అత్యధిక సాంద్రత కలిగిన మొక్కలు నాటడం ( ఎన్ జెడ్ హెచ్ సి ) కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్స్ డాక్టర్ శ్రీనివాస్, వంశీ హాజరై పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసుధారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఆబుదుర్ రాఫీ, మధుసూదన్ రెడ్డి, జాకీర్ ఖాన్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో 'అనంత అరణ్య'కు శ్రీకారం

- పాఠశాలల్లో పచ్చని భవిష్యత్‌కు 'అనంత అరణ్య'
- నెట్ జీరో క్యాంపస్‌ల దిశగా అనంత అరణ్య కార్యక్రమం
- కోటకందుకూరులో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ ప్రారంభం
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ఆళ్లగడ్డ జూన్ 5 పల్లె వెలుగు

**భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా పాఠశాలలను 'నెట్ జీరో వేస్ట్ - హెల్తీ క్యాంపస్'లుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేపట్టిన 'అనంత అరణ్య' కార్యక్రమం పర్యావరణ పరిరక్షణలో కీలక మైలురాయిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాల ఆవరణలో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ (అనంత అరణ్య) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.**

అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేలు మొక్కలు నాటి హరితహార కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు కూడా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ బాధ్యతను చాటుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని, అనంత అరణ్య వంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం







ద్వారా పచ్చదనాన్ని విస్తరించాలని, ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

అనంత అరణ్య కార్యక్రమం కింద తొలి విడతలో జిల్లాలోని 50కి పైగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)తో పాటు ఇతర భాగస్వామ్య సంస్థల సహకారంతో పాఠశాలల్లో మొక్కల పెంపకంతో పాటు సోక్‌పిట్లు, కంపోస్ట్ పిట్లు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, కిచెన్ గార్డెన్లు, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలను 'నెట్ జీరో వేస్ట్ - హెల్తీ క్యాంపస్' లుగా అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించి సమాజంలో సుస్థిర మార్పుకు బాటలు వేయడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.,

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జిల్లాలో తొలి విడతగా 56 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలకు విస్తరించనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ ఆళ్లగడ్డ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంపొందించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో అమలు చేసి విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత పెంపొందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు మరియు సంబంధిత శాఖల సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

- ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ చల్లా ఓబులేసు
- 20 వేల మొక్కలు నాటి స్థానికులకే సంరక్షణ బాధ్యత



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంతోపాటు ప్రజారోగ్యం మెరుగవుతుందని పాణ్యం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని 21వ వార్డులోని శాంతినగర్‌లో మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలను స్థానికులకు అప్పగిస్తూ సంరక్షణ పత్రాలపై సంతకాలు చేయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే హరితవనం విస్తరణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ, నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ వర్షాకాలంలో తొలి దశగా 20 వేల మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతలను స్థానికులకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటి పరిరక్షణకు ప్రజల్లో బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో సంరక్షణ పత్రాలపై సంతకాలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి కాలనీ, పార్కు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి పెరుగుదలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కనైనా నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ కృష్ణలత, హార్టికల్చర్ ఏడీ ప్రతాప్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వ్యతిరేక పక్షోత్సవాలు, అమలాపురం కిమ్స్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో 15 రోజుల పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు

అమలాపురం,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05






:- కిమ్స్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో మే 20 నుండి జూన్ 5 వరకు 15 రోజుల పాటు పొగాకు వ్యతిరేక పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యతనిస్తూ, కళాశాల పబ్లిక్ హెల్త్ దంత వైద్య విభాగాధిపతి డాక్టర్ రజని నేతృత్వంలో పలు అవగాహన, స్క్రీనింగ్ మరియు కమ్యూనిటీ సేవా కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుమీత్ శర్మ తెలిపారు. పొగాకు వినియోగం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, నోటి క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం మరియు పొగాకు విరమణకు ప్రోత్సహించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని డాక్టర్ రజని పేర్కొన్నారు.

ఈ పక్షోత్సవాల్లో భాగంగా జూన్ 1న కళాశాల ఓపీడీలో రోగులు, వారి సహాయకులు, ఇంటర్న్‌లు మరియు సిబ్బందితో పొగాకు విరమణ ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వల్ల నోటి క్యాన్సర్, గుండె జబ్బులు మరియు శ్వాసకోశ వ్యాధులు సంభవిస్తాయని వివరిస్తూ, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. జూన్ 2న కళాశాల ప్రాంగణంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇంటర్న్‌ల కోసం ప్రత్యేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య రంగ నిపుణులు సమాజంలో పొగాకు నియంత్రణకు ఆదర్శంగా నిలవాలని, రోగులకు కౌన్సెలింగ్ అందించాలని కోరారు. మే 20 నుంచి జూన్ 5 వరకు డెంటల్ ఓపీడీలో ప్రత్యేక నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టి, అనుమానాస్పద గాయాలను పరీక్షించారు. అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు మరియు చికిత్స కోసం రిఫర్ చేశారు. జూన్ 1 మరియు 4 తేదీలలో గ్రామీణ ప్రాంతాల్లో కిమ్స్ ఆసుపత్రి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గ్రామీణ ప్రజల కోసం ఉచిత దంత పరీక్షా కార్యక్రమాలను నిర్వహించారు. నోటి ఆరోగ్య పరీక్షలతో పాటు పొగాకు విరమణపై అవగాహన కల్పించారు. జూన్ 4న అమలాపురం ఏరియా ఆసుపత్రిలో కిమ్స్ దంత వైద్య కళాశాల ఇంటర్న్‌లు పొగాకు దుష్ప్రభావాలను వివరిస్తూ అవగాహన నాటికను ప్రదర్శించగా, రోగులు మరియు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఆరోగ్య సిబ్బందికి పొగాకు నియంత్రణపై సెమినార్లు, సదస్సులు నిర్వహించారు. సమాజంలో పొగాకు వినియోగ దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తున్న కిమ్స్ దంత వైద్య కళాశాల వైద్య బృందాన్ని కిమ్స్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు, ఎండీ రవి కిరణ్ వర్మ మరియు జాయింట్ ఎండీ శేష పవిత్ర అభినందించారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత

## రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు అంచనాలు.. రూ.3.05 కోట్ల పనులకు శాంక్షన్

**● 1508 వినతుల్లో 857 సమస్యలకు పరిష్కారం ● త్రాగునీరు, కల్వర్టులు, శ్మశాన వాటికల రహదారులకు తక్షణ నిధులు ● పీజీఆర్ఎస్ ద్వారా ఏళ్ల నాటి భూ సమస్యలకు పరిష్కారం ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**









**ఆళ్లగడ్డ జూన్ 5 పల్లె వెలుగు**

ప్రజల నుండి స్వీకరించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, జాప్యానికి తావులేకుండా పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. “వన్ మంత్ – ఫోర్ విజిట్” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ 11 కల్వర్టులు, ఒక కాంపౌండ్ వాల్, ఒక గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు మొత్తం రూ.2.34 కోట్ల వ్యయంతో పరిపాలనా మంజూరులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.71 లక్షల వ్యయంతో పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), హౌసింగ్, రెవెన్యూ తదితర శాఖల పరిధిలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మొత్తం 160 మంది లబ్ధిదారులకు సాంక్షన్ ఆర్డర్లు, ఎండార్స్మెంట్లు అందజేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పూర్తి చేసిన పనులకు ఎండార్స్మెంట్లు, కొత్తగా మంజూరైన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

### 1508 వినతుల్లో 857 సమస్యలకు పరిష్కారం

గత మూడు వారాల్లో మొత్తం 1508 వినతులు అందగా, వాటిలో 857 సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన 651 వినతులు చట్టపరమైన అంశాలు, నిధుల కేటాయింపుల కారణంగా పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలకు కేవలం తాత్కాలిక పరిష్కారం కాకుండా తార్కిక ముగింపు ఇవ్వాలని సూచించారు.

### పెండింగ్ సమస్యలపై మళ్లీ ప్రత్యేక సమావేశం

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ సమీక్షించేందుకు 15 రోజుల నుంచి నెల రోజుల్లోగా మరోసారి సమావేశం నిర్వహించి, అర్జీదారుల సమక్షంలోనే ఎండార్స్‌మెంట్లు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.

### త్రాగునీరు, ఆర్.ఓ ప్లాంట్లకు ప్రాధాన్యత

ప్రజల నుంచి ప్రధానంగా త్రాగునీరు, సీసీ రోడ్లు, డ్రైన్లు, అంతర్గత రహదారులు, పాఠశాలల మౌలిక వసతులకు సంబంధించిన వినతులు అందాయని తెలిపారు. త్రాగునీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అవసరమైన ఆర్.ఓ ప్లాంట్ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించి 15 రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

శ్మశాన వాటికల రహదారులు, కల్వర్టులకు నిధుల మంజూరు ౖతులు పొలాలకు వెళ్లేందుకు అవసరమైన కల్వర్టుల నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు వెళ్లేందుకు దారి లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కలెక్టర్, అలాంటి సమస్యల పరిష్కారం కోసం 14 పనులకు తక్షణమే నిధులు మంజూరు చేశారు. పనులను వెంటనే ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

### రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు అంచనాలు

గత మూడు వారాల్లో అందిన వినతుల మేరకు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రెయిన్లకు సంబంధించిన అంచనాల విలువ రూ.7 కోట్లుగా ఉందన్నారు. ఈ వారం వచ్చిన ప్రతిపాదనలను కలుపుకుని సుమారు రూ.10 కోట్ల పనులకు ‘పల్లె పండుగ–3.0’లో భాగంగా అంచనాలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.3.05 కోట్ల విలువైన పనులకు శాంక్షన్ జారీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. డబ్ల్యూ.కొత్తపల్లి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రెవెన్యూ, భూ రికార్డుల సమస్యలకు పరిష్కారం

రెవెన్యూ, సర్వే, భూ రికార్డులకు సంబంధించిన దాదాపు 50 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. అర్హులైన రైతులకు వారి భూములను అప్పగించడం ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. దీంతో రైతుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారి భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించగలిగామని కలెక్టర్ వెల్లడించారు.లి

### ఇనామ్-2 పట్టా సమస్యలకు చెక్.. రైతుల్లో హర్షం

దీవెనపెంట గ్రామానికి చెందిన రైతులు ఎదుర్కొంటున్న ‘ఇనామ్–2 పట్టా’ సమస్యను అధికారులు పరిష్కరించి వన్–బి, అడంగల్ రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. తొమ్మిది మంది రైతులకు సంబంధించిన భూ రికార్డుల సమస్యలు పరిష్కారం కావడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.

### పీజీఆర్ఎస్ ద్వారా 14 రోజుల్లో పరిష్కారం

నేలంపాడు గ్రామానికి చెందిన చిట్టేపూర్ రాము మునిరెడ్డి మ్యుటేషన్ దరఖాస్తును కేవలం 15 రోజుల్లో పూర్తి చేసి ఆమోదం తెలిపారు. గత 6–7 సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలు పీజీఆర్ఎస్ ద్వారా కేవలం 14 రోజుల్లోనే పరిష్కారమై వన్–బి, అడంగల్ పత్రాలు పొందగలిగామని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

లబ్ధిదారుల కృతజ్ఞతలు

జమ్ములదిన్నె గ్రామానికి చెందిన గురుం విజయరాజు, మద్దూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తదితరులు తమ గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న సమస్యలకు నాలుగు వారాల వ్యవధిలోనే పరిష్కారం లభించిందని పేర్కొంటూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**● పర్యావరణ పరిరక్షణకు ● ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**







ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తన నివాసం నుండి సోగనూరు రోడ్ వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర సైక్లింగ్ నిర్వహించి, పర్యావరణ హిత జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని 4వ వార్డు, 7వ వార్డు మరియు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే సహకార టౌన్ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లు మరియు సిబ్బంది ఎమ్మెల్యే కి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఒక్కో కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే పర్యావరణ సమతుల్యతను కాపాడగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, టీడీపీ పరిశీలకులు, పట్టణ అధ్యక్షుడు, పార్టీ కమిటీ సభ్యులు, వార్డు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 5 ఎమ్మిగనూరు మండలం సిరాలదొడ్డి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త కె. రాజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడి హక్కులను కాపాడే మహాగ్రంథమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్య మరియు స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశన్న ,కందనతి వేణుగోపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ కోటేకల్ లక్ష్మన్న, మాజీ సర్పంచ్ కడివేళ్ల రంగస్వామి,నాగలాపురం రఘువేంద్ర,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు

## క్లస్టర్ వన్ ఇంచార్జ్ కురువ విరేష్





నందవరం పల్లె వెలుగు జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర రెడ్డి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నందవరం మండలం క్లస్టర్ వన్ ఇంచార్జ్ కురువ వీరేష్ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ వన్ ఇంచార్జ్ కురువ విరేష్ పర్యావరణ హిత జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది క్లస్టర్ వన్ ఇంచార్జ్ కి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ వన్ ఇంచార్జ్ కురువ వీరేష్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఒక్కో కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే పర్యావరణ సమతుల్యతను కాపాడగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బజార్ పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి , డిజిటల్ అసిస్టెంట్ వీర చంద్ర ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాఘవచారి , అమానుల్ల బూత్ కన్వీనర్ తాయన్న , వీరాంజనేయులు నాగయ్య సుదర్శన్ , నరసన్న ఫీల్డ్ అసిస్టెంట్ శివ కుమార్ , పార్టీ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలలో అక్రమాలను అరికట్టాలి



భువనగిరి తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పక్షాన జిల్ల వ్యాప్తంగా వడ్ల కొనుగోలు ఐకెపి సెంటర్లలో పిఏసిఎస్ సెంటర్లలో జరుగుతున్న దోపిడి అక్రమాలను అరికట్టాలని ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాశపాక మహేష్, కార్యదర్శి రాసార నర్సింహులు మాట్లాడుతూ..తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ గత మూడు రోజులుగా జిల్లాలోని మండలంలోని బస్వాపూర్, హుస్నాబాద్, బాలంపల్లి, రామచంద్రపురం, బొల్లెపల్లి, పలు గ్రామాల ఐకెపి సెంటర్లను సందర్శించడం జరిగిందని వర్షాకాలం ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్న జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు సెంటర్ల కల్లాలలో కుప్పలుగా వడ్లు పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఐకెపి పిఏసిఎస్ సెంటర్లలో అక్రమాలు జరుగుతున్న ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తకుండా ఉన్నారని, కొనుగోలు సెంటర్లో ప్రభుత్వం నిర్దేశించిన 41 కిలోను మించి 42.200 గ్రాములు 42.300 గ్రాములు కాంటా పెడుతున్నారని, తిరిగి మల్ల మిల్లర్లు 15 బస్తాలు కటింగ్ చేయడం జరుగుతుందని, ఇట్టి విషయమై ఐకెపి సెంటర్ నిర్వాహకులను అడిగితే వారు మిల్లర్ల పేరు చెబుతున్నారని, మిల్లర్లను అడిగితే మాకేమి సంబంధం లేదని అంటున్నారని అన్నారు. మరి ఐకెపి సెంటర్లను కొనుగోలు కేంద్రాలను మిల్లర్లు నడుపుతున్నారా లేదా దళారు నడుపుతున్నారా తెలియడం లేదని, ఇలా కటింగ్ పేరు మీద తూకం పేరు మీద రైతులు తీవ్రమైన దోపిడీకి గురవుతున్న ప్రభుత్వం ఇక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు.

## గజ్జహల్లి సచివాలయ ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు"



హోళగుంద పల్లె వెలుగు జూన్ 05 అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా హొళగుంద మండలం గజ్జహల్లి గ్రామ సచివాలయ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా నవరాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ రంజాన్, కూటమి నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. చెట్ల పెంపకం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రకృతి సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, సచివాలయ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు

## రైతులకు ఎరువులు కావాలంటే భూమి, పంట వివరాలను నమోదు చేసుకోండి



దొర్నిపాడు జూన్ 5 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని రైతు సోదరులందరికీ ఎరువులు కావాలంటే వారికి సంబంధించిన భూమి, పంట వివరాలను రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ప్రమీల కోరారు,ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ సాగు చేస్తున్న ప్రతి రైతుకి ఎరువులు అందాలని ఉద్దేశంతో ఈ సంవత్సరము నుండి ఞూ×మీా యాప్ ద్వారా ఏరువులను అందించడం జరుగుతుంది. అన్నారు రైతు సాగు చేస్తున్న భూమి విస్తీర్ణం మరియు పంట రకం ప్రకారము రైతులకు అవసరమైన ఎరువులను మూడు విడతలుగా అందించడం జరుగుతుంది.ప్రతి విడతకు 20 రోజుల వ్యవధి తేడాతో పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు దీనికి గాను ముందుగా రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులువద్ద కిందటి సంవత్సరం సాగుచేసిన పంట వివరాలు కాకుండా మార్పులు చేసి ఉంటేతక్షణమే సంబంధిత రైతు సేవా కేంద్రము,గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకుల వద్ద మార్పులు చేర్పులు చేయించుకోవాలి అన్నారు. ఇప్పుడు పంట నమోదు డేటా సవరించుకున్నట్లయితే భవిష్యత్తులో సాగు చేస్తున్న ప్రతి రైతులకి కూడా ఎరువులు ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి రైతులు అందరూ సంబంధిత రైతు సేవా కేంద్రంలో వారి వివరాలు సరి చూసుకుని మార్పులు ఏవైనా ఉంటే 07.06.2026 లోగ చేయించుకోవాలని తెలిపారు .ఈ అవకాశాన్ని రైతులు ,కౌలురైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు,

## పర్యావరణం పై వ్యాసరచన పోటీలు




నంద్యాల పల్లె వెలుగు జూన్ 5 : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. నంద్యాలలోని కేఎన్ఎం మునిసిపల్ హైస్కూల్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు పోటీలను నిర్వహించడం జరిగిందని ఎన్జీసీ సమన్వయకర్త సి హెచ్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నంద్యాల జిల్లా ఉపవిద్యశాఖ అధికారి డిటి శంకర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మెమొంటోలను ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం జరిగిన ఒక సమావేశంలో ఉప విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల జన్మదినాన్ని పురస్కరించుకొని, వారికి గుర్తుగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ప్రకృతిలో ఆకుపచ్చని మొక్కలు ఎంతో విలువైన సంపదాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కె సుందర రావు, సైన్స్ కోఆర్డినేటర్ కెవి సుబ్బారెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు చంద్రశేఖర రెడ్డి, జిల్లా దీక్ష కోఆర్డినేటర్ నాగేంద్ర కుమార్, న్యాయ నిర్ణేతలు శేషఫణి, శ్రీనివాస్ రెడ్డి తో పాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



కట్టంగూర్ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక సర్పంచ్ ముక్కామల శ్యామలశేఖర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రములో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ గుండు రాంబాబు,వార్డు సభ్యులు ఏకుల సుజాత సైదులు,కళ్ళేశీ నాగేశ్వరరావు, శ్రీరామ్ సంధ్య వీరేశం, కానుగు శ్రీను, యరుకల శశిధర్,ముషం ఉమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల సిబ్బంది ఉన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ధర్నా, పరిష్కారానికి కృషి, తహసిల్దార్



తర్లంపూడి,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- కాకినాడ జిల్లా కాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ కౌలు రైతుల సంఘం మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వళ్ళు రాజబాబు, సీనియర్ నాయకులు ఎం రాజశేఖర్ నేతృత్వంలో ప్రజలు తహసిల్దార్ మరియు ఎంపీడీవోకు పలు సమస్యలను వివరించారు. మంచినీటి సమస్యను పరిష్కరించడం, మురుగు కాలువల నిర్మాణం, స్మశాన వాటికలో షెడ్డు ఏర్పాటు, విద్యుత్ లో వోల్టేజ్ సమస్య తీర్చడం, ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించడం మరియు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించడంతో పాటు ఎరువులు, పురుగు మందుల ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ రవీంద్ర ఠాగూర్ కు వినతిపత్రం అందజేశారు. సమస్యలన్నింటినీ పది రోజుల్లో పరిష్కరిస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన త్రిమూర్తులు, చొల్లంగి చిన్న అప్పారావు, పెంకె వీర వెంకటరమణ, గుత్తుల పెంటయ్య, పిల్లి సూర్యనారాయణ, వీరబోయిన మాసరమ్మ, వీరబోయిన నూకాలమ్మ, గుత్తులు వెంకటలక్ష్మి, పెంకే లక్ష్మి పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం, ఐ పోలవరం మండలం మురమళ్ళలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించాల్సిన అంశాలపై సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తగిన ఆదేశాలు జారీ చేశారు. పరిష్కారానికి సమయం పట్టే మరికొన్ని సమస్యలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, ప్రక్రియను వేగవంతం చేయాలని కార్యాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం విషయంలో తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని, ప్రతి సమస్యను బాధ్యతగా పరిష్కరిస్తామని దాట్ల సుబ్బరాజు హామీ ఇచ్చారు. ఈ ప్రజా దర్బార్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## అంతర్ రాష్ట్ర రైతు విజ్ఞాన యాత్రను ప్రారంభించిన, పైడిపాల సూరిబాబు




జగ్గంపేట,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- కాకినాడ జిల్లా జగ్గంపేట వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అంతర్ రాష్ట్ర రైతు విజ్ఞాన యాత్రను ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు జెండా ఊపి ప్రారంభించారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట, గండేపల్లి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాలకు చెందిన 35 మంది రైతులు ప్రత్యేక బస్సులో వెంకటరామన్నగూడెంలోని డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీకి బయలుదేరారు. అక్కడ నిర్వహించిన రైతు విజ్ఞాన సదస్సులో రైతులు చురుకుగా పాల్గొన్నారు. యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక స్టాల్స్‌ను పరిశీలించి, నూతన వంగడాలు మరియు యాంత్రీకరణపై రైతులు అవగాహన పొందారు. ఉద్యాన పంటల్లో అధిక దిగుబడులు, చీడపీడల నివారణపై నిపుణుల సూచనలను రైతులు శ్రద్ధగా విన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు వైభోగుల కొండబాబు యాదవ్, ఇతర డైరెక్టర్లు, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను క్షేత్రస్థాయిలో అమలు చేసి ఆదాయం పెంచుకోవాలని రైతులు సంకల్పించారు

## మొక్కల పెంపకం జీవన విధానంలో భాగం కావాలి, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 10వ వార్డు అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శాసనసభ విప్ మరియు ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మొక్కలు నాటారు. అనంతరం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ పేరుతో పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మొక్కలు నాటడం జీవన విధానంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. హరిత ముమ్మిడివరం లక్ష్యంగా చెత్త తొలగింపు, డ్రైన్ల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఏఐఐబి ప్రాజెక్ట్ మరియు అమృత్ 2.0 పథకాల ద్వారా క్రాప చింతలపూడి, అగ్రహారంలో నిర్మించనున్న 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కమిషనర్ పి.రవివర్మ, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, గొలకోటి దొరబాబు, గుద్దటి జమ్మి, ములపర్తి బాలకృష్ణ, కట్టా సత్తిబాబు, సరిపెల్ల శ్రీనురాజు, తాడి జానకిరామ్, వీళ్ళ వీరస్వామినాయుడు, మెండి కమల, జాగు సత్తి బాబు, హుస్సేన్, నీలిమ, కె.శ్రీనివాసు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## మంత్రి మల్లాడి జన్మదినం సందర్భంగా షిరిడిలో అభిమానులు అన్నదానానికి విరాళం



షిరిడి/యానాం,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు వినూత్నంగా జరుపుకున్నారు. ప్రజా సేవలో నిరంతరం తరించే తమ నాయకుడు ఆ య ు ు రా రో గ్యా ల తో, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, షిరిడిలోని చిలకలూరిపేట శ్రీ దత్త సాయి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి 10,116 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పి.బాబీ, ఎస్.సతీష్, కె.బూసిరాజు, ఎస్.నాగూర్, బి.వెంకటేష్ మరియు ఎస్.కామేష్ పాల్గొన్నారు. ప్రతి ఏటా మంత్రి పుట్టినరోజును పురస్కరించుకుని తమ అభిమాన నేత పేరు మీద సేవా కార్యక్రమాలు చేయడం తమకు ఎంతో తృప్తినిస్తుందని అభిమానులు తెలిపారు. తమ నాయకుడు మల్లాడి కృష్ణారావు చేస్తున్న సేవా కార్యక్రమాల స్ఫూర్తితోనే తాము కూడా ఇటువంటి సేవా పథంలో నడుస్తున్నామని వారు పేర్కొన్నారు. షిరిడి సాయిబాబా ఆశీస్సులు తమ నాయకుడిపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు

## అంగన్వాడీ కార్యకర్తలకు నవచేతన్ యాప్ పై శిక్షణ




అంబాజీపేటపల్లె వెలుగుశుక్రవారం జూన్ 05 :- మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏ1 ఎనేబుల్ ఈసీడీ స్క్రీనింగ్ మరియు నవచేతన్ యాప్ పై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆరేళ్లలోపు చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, వారిలోని ఆరోగ్య లోపాలను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ వై.విజయశ్రీ మరియు ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.సిద్దార్థరామ్ మాట్లాడుతూ, చిన్నారుల మేధాభివృద్ధి, సామాజిక భావోద్వేగాభివృద్ధి, గణితాభివృద్ధి, భాషాభివృద్ధి, శారీరకాభివృద్ధిలను వయస్సుకు తగినట్లుగా పర్యవేక్షించాలన్నారు. లోపాలు ఉన్న చిన్నారుల వివరాలను నవచేతన్ యాప్ లో నమోదు చేసి, అవసరమైన వైద్య సలహాలు పొందాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం డీఈఐసీకి సిఫార్సు చేయాలన్నారు. అనంతరం వైద్యాధికారి ఎం.సిద్దార్థరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు వీఎస్వీ మహాలక్ష్మి, ఎన్.వెరినమ్మ, సీహెచ్ ఓ రవికమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత సీట్ల పేరుతో ప్రైవేటు స్కూళ్ల అక్రమ వసూళ్లు



రాజమండ్రి,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- తూర్పుగోదావరి జిల్లాలో ఆర్టీఈ 12(1)సి నిబంధనల ప్రకారం ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల నుంచి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అదనపు ఫీజులు వసూలు చేస్తున్నాయని ఉచిత విద్యా విద్యార్థి తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము సత్తిబాబు ఆరోపించారు. యాక్టివిటీ, రీజనింగ్ చార్జీల పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.8 వేలు వసూలు చేస్తున్నారని, ఫీజు చెల్లించని విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు ఇవ్వకుండా తరగతి గదిలో కొ ా ం ో ్ు ని వ ్ వ ౦ ని బెదిరిస్తున్నారని ఆయన వాపోయారు. ఉచిత సీట్లు పొందిన వారి నుంచి ఎటువంటి చార్జీలు వసూలు చేయకూడదనే నిబంధనను యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే జోక్యం చేసుకుని, అక్రమంగా వసూలు చేసిన మొత్తాన్ని తల్లిదండ్రులకు తిరిగి ఇప్పించాలని ఆయన కోరారు. ఫీజులు డిమాండ్ చేసే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, మండల విద్యాశాఖ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సత్తిబాబు డిమాండ్ చేశారు. సుమారు 1500 మంది విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉన్న ఈ అంశంపై కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రాలు అందజేశామని, వీటి ప్రతులను సమగ్ర శిక్ష అధికారి బి.శ్రీనివాసరావు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్, స్కూలు ఎడ్యుకేషన్ ఆర్జేడి మరియు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టరుకు పంపినట్లు ఆయన వివరించారు

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం ఆపరేషన్ వజ్రప్రహార్, కొత్తపేట డిఎస్పి మురళీ మోహన్




అంబాజీపేట,పల్లె వెలుగుశుక్రవారం జూన్ 05 :- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా దిశానిర్దేశంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా అంబాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మెట్ల కాలనీలో పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున భారీ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సోదాలను కొత్తపేట డిఎస్పి యస్.మురళీ మోహన్ పర్యవేక్షించారు. కాలనీలోని ప్రతి ఇంటిని తనిఖీ చేస్తూ, కొత్తగా వచ్చిన వారి వివరాలు, ఆధార్ కార్డులను సేకరించారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తనిఖీ చేశారు. గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయి.

ఈ సందర్భంగా డిఎస్పి మురళీ మోహన్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. గంజాయి వినియోగాన్ని నిర్ధారించేందుకు ప్రత్యేక కిట్లు అందుబాటులోకి వచ్చాయని, బాధితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మత్తుకు బానిసలైన వారు నేరాలకు పాల్పడి సమాజానికి ముప్పుగా మారుతున్నారని, పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. సమాజ క్షేమం ప్రజల చేతుల్లోనే ఉందని పేర్కొంటూ, అసాంఘిక శక్తులపై సమాచారం ఇస్తే 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పి.గన్నవరం సి.ఐ ఆర్.భీమరాజు, ఈగల్ వింగ్ సీఐ వెంకటేశ్వర రావు, ఎస్సైలు షేక్ సుభాని, చైతన్యకుమార్, శివకృష్ణ, జ్యోతి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



రాజమండ్రి,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన సైకిల్ యాత్ర చేస్తూ బొమ్మూరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల ప్రాంగణానికి చేరుకుని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారానే భావి తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ఆవరణలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్థానికులను కలిసి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి పని దినాలు, మస్తర్ల నమోదుపై వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందిరి అప్పారావు, డ్వామా పి.డి ఎ.నాగమల్లేశ్వరరావు, ప్రిన్సిపల్ ఏ.వాణి కుమారి, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఆర్డబ్ల్యూఎస్ డీ.ఈ శ్రీనివాస్, తలారి మూర్తి, పిల్ల తనూజ, పుక్కళ్ల రాజు, ఆళ్ల ఆనందరావు, గుబ్బల దశరథ రామయ్య, ఏపీవో అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటరావు, బొమ్మిడి శ్రీదేవి పాల్గొన్నారు

## ఎర్రజెండా సిద్ధాంతాలకు జీవితాంతం కట్టుబడిన నాయకుడు ఎలుగల బాలయ్య

**ప్రజా పోరాటాలే కామ్రేడ్ ఎలుగల బాలయ్యకు నిజమైన నివాళి -- కల్లూరి మల్లేశం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**



ఆలేరు రూరల్ ప్రజా పోరాటాలే కామ్రేడ్ ఎలుగల బాలయ్యకు నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. ఆలేరు సీపీఐ(ఎం) మాజీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఎలుగల బాలయ్య 5వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఐ (ఎం) కార్యాలయంలో ఎలుగల బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లూరు మల్లేశం మాట్లాడుతూ ఎలుగల బాలయ్య జీవితాంతం ఎర్రజెండా సిద్ధాంతాలకు కట్టుబడి పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజానాయకుడని కొనియాడారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సీపీఐ (ఎం) పార్టీ నాయకత్వంలో పేదలకు ఇళ్లు,ఇళ్ల స్థలాలు,రేషన్ కార్డుల సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో బాలయ్య ముందుండి పోరాడారని గుర్తు చేశారు. కుల వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లోనూ ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.నేటి రాజకీయ పరిస్థితుల్లో పార్టీలు మారడం సాధారణమైపోయిన తరుణంలో కూడా తాను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ఎర్రజెండా బాటలో నడవడం గొప్ప విషయమని అన్నారు. అలాంటి నిబద్ధత కలిగిన నాయకుల్లో ఎలుగల బాలయ్య ముందు వరుసలో ఉంటారని పేర్కొన్నారు. సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల సంక్షేమం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడడమే ఎలుగల బాలయ్యకు అందించే నిజమైన నివాళి అని మల్లేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్, చెన్న రాజేష్, మొరిగాడి అజయ్, మొరిగాడి అశోక్, మొరిగాడి లక్ష్మణ్, ఎలుగల కుమారస్వామి, యాసారపు ప్రసాద్, బర్ల సిద్ధులు, గొడుగు దాసు తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



రాజమహేంద్రవరం,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు, రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఏడీఎంఈ డాక్టర్ ఎమ్మెస్ రాజు అధ్యక్షతన, కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు అధిపతి డాక్టర్ వి వి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో కలిసి పోస్టర్ల రూపకల్పన, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్మెస్ రాజు తన ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ, మానవ మనుగడకు పర్యావరణం ఎంతో ముఖ్యమని, దానిని కాపాడటం ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేశారు. భవిష్యత్ వైద్యులుగా సమాజ ఆరోగ్యంతో పాటు, ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని నిర్మించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిస్తూ, స్వయంగా మొక్కను నాటి విద్యార్థులు, సిబ్బందితో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె శివ ప్రసాద్ మాట్లాడుతూ వృక్షో రక్షితి రక్షితః అని, ప్రకృతిని మనం కాపాడితేనే అది మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. మొక్కలే మనకు జీవనాధారమని ఆయన గుర్తుచేశారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగధిపతి డాక్టర్ వి వి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ మానవ, జంతు మరియు పర్యావరణ ఆరోగ్యం పరస్పరం అనుసంధానమై ఉంటాయని, ఈ వన్ హెల్త్ విధానంపై వైద్యులు అవగాహన కలిగి ఉండాలని కోరారు. కళాశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ బి శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో సరైన పద్ధతులను అనుసరించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడం, నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ప్రకృతి నుంచి ప్రేరణ - వాతావరణం కోసం - మన భవిష్యత్తు కోసం అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఫ్యాకల్టీ, ఎల్ఎస్ఎస్ లు, హెచ్ఈ, ఎంపీహెచ్ఏలు, ఇతర విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, హెచ్ఆర్‌పీఏసీఐ



రాజమండ్రి,పల్లె వెలుగు ) శుక్రవారం జూన్ 05 :- ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అండ్ అవేర్‌నెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పరిశుభ్రమైన పర్యావరణం ప్రతి మనిషి హక్కు అని సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సత్య గుమ్మాపు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, కాలుష్య నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తగరం సురేష్ బాబు ఉచితంగా మొక్కలను పంపిణీ చేయగా, స్థానిక బాబా నగర్‌లో సత్య గుమ్మాపు, డాక్టర్ కె.ఎం.జగదీష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని డాక్టర్ కె.ఎం.జగదీష్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బిందు చౌదరి, కొమ్మిరెడ్డి ప్రభావతి, పిచ్చుక మహేష్, పగడాల కిషోర్, గొల్లవెల్లి శ్రీనివాస్, గుంటూరు రమణ, జొన్నకూటి వర్ధన్ కుమార్, ఎరువ మీనాక్షి పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం తీసుకువస్తాయని వారు పేర్కొన్నారు

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట,పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జగ్గంపేటలో భారీ సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. రావులమ్మ నగర్ టిడిపి కార్యాలయం నుండి గండేపల్లి మండలం జెడ్.రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రి వరకు జరిగిన ఈ ర్యాలీకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వం వహించగా, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ కార్యకర్తలు, యువత నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి పౌరుడి కర్తవ్యమని, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పచ్చదనం పెంపునకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. తాను ఎలక్ట్రానిక్ సైకిల్‌ను వినియోగిస్తున్నట్లు పేర్కొంటూ, ప్రజలు కూడా ఇంధనాన్ని ఆదా చేయాలని పిలుపునిచ్చారు. సైకిల్ వాడకం వల్ల ఆరోగ్యం, ఆర్థిక ప్రయోజనాలతో పాటు కాలుష్య నివారణ సాధ్యమవుతుందని జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

## గోపాలపురంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం



గోపాలపురం,(పల్లె వెలుగు శుక్రవారం జూన్ 05 :- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథిగా హాజరై కొవ్వూరుపాడు గ్రామంలో మొక్కలు నాటారు. ప్రకృతి ప్రసాదించిన చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి గ్రామంలో పరిశుభ్రత పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. గోపాలపురం వెలుగు కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామతులసి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపొందించేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ సందర్భంగా సోము వీర్రాజును నిర్వాహకులు దుశ్శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ జగదీష్, రాజంపాలెం గ్రామ అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, ఆలపాటి రాజయోగం, కొవ్వూరుపాడు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, వెలుగు కార్యాలయ సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నవచేతన పై అంగన్వాడి టీచర్లకు శిక్షణ



దొర్నిపాడు జూన్ 5 పల్లె వెలుగు న్యూస్ మండలంలోని అమ్మిరెడ్డి నగరం గ్రామంలో గల కస్తూర్బా పాఠశాల యందు శుక్రవారం ఉయ్యాలవాడ దొర్నిపాడు మండలాలకు చెందిన అంగనవాడి టీచర్లకు నవచేతనపై పి,డి,లీలావతి ఆధ్వర్యంలో సూపర్వైజర్ ప్రభాకరమ్మ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఐసిడిఎస్ లక్ష్యాలు నెరవేరాలంటే నవచేతన అవసరమని అన్నారు,ఒకరోజు శిక్షణ లో భాగంగాఅంగన్వాడీ కేంద్రాలలో పిల్లల నమోదు వాటి పరిశీలన ఫ్లాగింగ్ రెఫరల్ మరియు ప్రెజెంటేషన్ చాలా అవసరమని వారు అన్నారు ముఖ్యంగా కేంద్రాలలో నవచేతన దరఖాస్తులమేరకు పరిశీలన చేయవలసి ఉంది, అంతేగాక అంగన్వాడీ కేంద్రాలలో మరింత సమర్థవంతంగా విజయవంతం కావాలంటే ఐదు రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు మైలురాళ్లు వయసు ప్రకారంగా సాధారణ అభివృద్ధి మరియు స్క్రీనింగ్ గురించి వారికి అవగాహన కల్పించారు, అంతేకాక ఇటీవల కాలంలో చిన్నపిల్లలలో ఆటిజం వంటి సమస్య ఏర్పడుతుందని వాటిపట్ల పిల్లలను అర్థం చేసుకోవడం, వాటిని తొలి దశలోనే గుర్తించి వాటి యొక్క అవసరము, అలాంటి పిల్లలను నిపుణువద్దకు పంపివారికి అవగాహన కల్పించాల్సిన అవసరం అంగన్వాడి కేంద్రాలపై ఉందని అన్నారు,అంగన్వాడి కేంద్రాల్లో 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలు సున్నితత్వము, పిల్లల తల్లిదండ్రులతో వారి ఎదుగుదలకు సంబంధించిన వాటిపై స్పష్టంగా ఆందోళన కలిగించకుండా వివరించాల్సిన బాధ్యత అంగన్వాడి కేంద్రాలపై ఉందని పేర్కొన్నారు, ఈ సమావేశంలో సిడిపిఓ తేజేశ్వరి ,దీప్తి ఆయా సూపర్వైజర్లు మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు